ఈనాడు 21 March 2023

# శిక్షణ వసతిగృహం ప్రారంభం

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే : బీచ్‌రోడ్డులోగల సెంట్రల్ మెరైన్ ఫిషరీస్ కేంద్రంలో రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌కి చెందిన రిసర్క్యులేటర్ ఆక్వాకల్చర్ సిస్టమ్(ఆర్.ఎ.ఎస్-రాస్)ను, శిక్షణ వసతి గృహాన్ని ఐసీఏఆర్-సీఎంఎఫ్ఆర్ఐ డైరెక్టర్ డాక్టర్ ఎ.గోపాలకృష్ణన్ సోమవారం ప్రారంభించారు. ఇంతవరకు ఈ ఇన్‌స్టిట్యూట్‌లో 12 గ్రాముల చేప విత్తనాలను మాత్రమే ఉత్పత్తిచేసేవారని, ఈ ఆర్.ఎ.ఎస్ ప్రారంభంతో 0.5 గ్రాముల చేప విత్తనాలను ఉత్పత్తి చేయవచ్చునని ఆయన వివరించారు. ఇది భారతీయ సముద్ర వ్యవసాయానికి ఆర్థికంగా ఉపయోగపడుతుందన్నారు. అలాగే శిక్షణ వసతి గృహాన్ని కూడా ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో రేవతి బండారు, డాక్టర్ జె.చార్లెస్ జీవ, డాక్టర్ శుభదీప్ తదితరులు పాల్గొన్నారు.



ఆర్.ఎ.ఎస్.ను ప్రారంభిస్తున్న డాక్టర్ ఎ.గోపాలకృష్ణన్